# పత్రికా ప్రకటన

**తేది: 11.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గుడుపల్లె మండల పరిధిలోని అగరం, కనమనపల్లె, కుప్పిగానిపల్లె, కోటచెంబగిరి పంచాయితీల పరిధిలో 'నా దేశం నా ప్రజలు", "నాదేశం – నామట్టి" కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు 150 మొక్కలను వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగానికి వితరణగా అందజేశారు.

ఈ కార్యక్రమాన్ని వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మొక్కలను నాటి నీరుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... పల్లెలు పచ్చగా ఉంటే దేశం సిరిసంపదలతో తూలతూగుతుందని, మొక్కలు నాటడం వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకం మెట్లని, నాటిన మొక్కలను పసిపాపలాగా కాపాడాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపై ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలలో హరితదేశంలో చూడాలన్న ప్రతిజ్ఞను గుర్తు చేశారు.

అదేవిధంగా ఈ కార్యక్రమంలోభాగంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, వాలంటీర్లచే అగరం, కనమనపల్లె, కుప్పిగానిపల్లె, కోటచెంబగిరి పంచాయితీ పరిధిలోని పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రధాన కూడళ్ళల్లో వివిధ రకాల మొక్కలను నాటి నీరుపోశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు డా.జి.శైలమ్మ, డా.శోభారాణి, డా.శ్రీనివాసులు, డా.యం.హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అగరం గ్రామ సచివాలయ సెక్రటరీ అశోక్, కనమనపల్లె పంచాయితీ సెక్రటరీ శివకుమార్, సర్పంచ్ భాస్కర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY
SRINIVASAVANAM, KUPPAM - 517426
GPS Map Camera
Chittoor, Andhra Pradesh, India
Line1, S V P, Chittoor, Kanamanapalle, Andhra Pradesh 517426, India
Lat 12.779683°
Long 78.328724°
11/08/23 01:30 PM GMT +05:30
Google


SRINIVASAVANAM, KUPPAM - 517426
GPS Map Camera
Kanamanapalle, Andhra Pradesh, India
Q8HH+R5, Kanamanapalle, Andhra Pradesh 517426, India
Lat 12.780118°
Long 78.327589°
11/08/23 12:56 PM GMT +05:30
Google


గ్రామ సచివాలయము
DRAVIDIAN UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
GPS Map Camera
Gudupalle, Andhra Pradesh, India
Q7XQ+V2W, East Coast Rd, Gudupalle, Sirigiripalle, Andhra Pradesh 517426, India
Lat 12.799723°
Long 78.287783°
11/08/23 12:35 PM GMT +05:30
Google


GPS Map Camera
Gudupalle, Andhra Pradesh, India
Q7XQ+V2W, East Coast Rd, Gudupalle, Sirigiripalle, Andhra Pradesh 517426, India
Lat 12.799747°
Long 78.287762°
11/08/23 12:33 PM GMT +05:30
Google